జాతీయ తెలుగు దినపత్రిక

# సందేశం టైమ్స్


RNI - TGTEL/25/A0348





Monday 15th December 2025 | సంపుటి - 1 | సంచిక : 199 | Sandeshamtimes@gmail.com | https://sandeshamtimes.com


## హైదరాబాద్ ఉప్పల్‌లో మెస్సీ సందడి ఎగ్జిబిషన్ ఫుట్‌బాల్ మ్యాచ్‌కు క్రీడాభిమానుల ఉర్రూతలూగింపు





ఉప్పల్‌లో మెస్సీ అడుగులు... గ్యాలరీలన్నీ జోష్
సింగరేణి ఆర్‌ఆర్-9 vs అపర్ణ ఆల్ స్టార్స్ ఎగ్జిబిషన్ మ్యాచ్
4–0తో ఆర్‌ఆర్-9 ఘన విజయం

### హైదరాబాద్ | ఉప్పల్

సందేశం టైమ్స్, హైదరాబాద్ | ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజం, అర్జెంటీనా కెప్టెన్ లియోనెల్ మెస్సీ హైదరాబాద్ ఉప్పల్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో క్రీడాభిమానులను మంత్రముగ్ధులను చేశారు. 14 సంవత్సరాల తర్వాత భారత్‌కు వచ్చిన మెస్సీ సందర్శనతో స్టేడియం మొత్తం ‘మెస్సీ.. మెస్సీ..’ నినాదాలతో మార్మోగింది.సింగరేణి ఆర్‌ఆర్-9 టీమ్, అపర్ణ ఆల్ స్టార్స్ మధ్య జరిగిన ఎగ్జిబిషన్ మ్యాచ్‌లో ఆర్‌ఆర్-9 టీమ్ 4–0తో ఘన విజయం సాధించింది. ఆర్‌ఆర్-9 తరఫున ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గారు గోల్ సాధించి మ్యాచ్‌కు హైలైట్‌గా నిలిచారు. అతిథిగా హాజరైన రాహుల్ గాంధీ గారు మ్యాచ్‌ను గ్యాలరీ నుంచి తిలకించారు.మెస్సీతో పాటు రోడ్రిగో డి పాల్, లూయిస్ సువారెజ్‌లు అభిమానులను అలరించారు. పిల్లలతో కరచాలనం, ఫుట్‌బాల్ కిక్స్, గ్యాలరీకి బంతులు విసిరి అభిమానుల్లో జోష్ నింపారు. చివరగా మెస్సీ చేతుల మీదుగా ఆర్‌ఆర్-9 టీమ్‌కు #GOAT కప్ అందజేశారు; అపర్ణ ఆల్ స్టార్స్‌కు రన్నరప్ కప్ ప్రదానం చేశారు.మ్యాచ్‌కు ముందు మ్యూజిక్ కన్సర్ట్, లేజర్ షో ఆకట్టుకున్నాయి. రాహుల్ సిప్లిగంజ్, మంగ్లీ పాటలతో వాతావరణం ఉత్సాహభరితమైంది. భారత్ పర్యటనపై ఆనందం వ్యక్తం చేసిన మెస్సీకి సీఎం రేవంత్ రెడ్డి గారు “తెలంగాణ ఈజ్ రైజింగ్” అంటూ స్వాగతం పలికారు.



## హైదరాబాద్ కు విచ్చేసిన రాహుల్ గాంధీకి సీఎం రేవంత్ రెడ్డి ఘన స్వాగతం

సందేశం టైమ్స్ జాతీయ తెలుగు దినపత్రిక హైదరాబాద్ :

1. శంషాబాద్ విమానాశ్రయంలో రాహుల్ గాంధీకి సీఎం రేవంత్ రెడ్డి స్వాగతం
2. హైదరాబాద్ పర్యటనలో రాహుల్ గాంధీ... విమానాశ్రయంలో సీఎం నేతృత్వంలో స్వాగతం
3. లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి తెలంగాణ ప్రభుత్వం ఆతిథ్యం
4. రాహుల్ గాంధీ హైదరాబాద్ రాక... సీఎం, మంత్రులు ఘన స్వాగతం
5. శంషాబాద్‌లో రాహుల్ గాంధీకి కాంగ్రెస్ శ్రేణుల ఆహ్వానం

## జాన్సన్ (J&J) కంపెనీకి వ్యతిరేకంగా టాల్క్ ఆధారిత బేబీ పౌడర్ వల్ల అండాశయ క్యాన్సర్ (Ovarian Cancer)




ఈ సందేశం టైమ్స్ : జాక్సన్ అండ్ జాన్సన్ కంపెనీ తయారు చేసిన టాల్క్ (Talc) ఆధారిత బేబీ పౌడర్‌ను దశాబ్దాలుగా ఉపయోగించడం వల్ల తమకు అండాశయ క్యాన్సర్ వచ్చిందని పేర్కొంటూ ప్రపంచవ్యాప్తంగా, ముఖ్యంగా అమెరికాలో, వేలాది మంది మహిళలు కంపెనీపై కేసులు వేశారు.జాన్సన్ అండ్ జాన్సన్ కంపెనీ ఎల్లప్పుడూ తమ టాల్క్ సురక్షితమైనదని, అందులో క్యాన్సర్‌కు కారణమయ్యే పదార్థాలు లేవని, మరియు శాస్త్రీయ అధ్యయనాలు తమ ఉత్పత్తికి, క్యాన్సర్‌కు మధ్య సంబంధం లేదని రుజువు చేశాయని వాదించింది.ఈ న్యాయపరమైన చిక్కుల కారణంగా, జాన్సన్ అండ్ జాన్సన్ కంపెనీ ప్రపంచవ్యాప్తంగా తమ టాల్క్ ఆధారిత బేబీ పౌడర్ ఉత్పత్తిని మరియు అమ్మకాలను 2023 నుంచి నిలిపివేసింది,ఇప్పుడు J&J కార్న్ స్టార్చ్ (Corn Starch) ఆధారిత బేబీ పౌడర్‌ను మాత్రమే విక్రయిస్తోంది. ఇది టాల్క్ కంటే భిన్నమైనది మరియు సురక్షితమైనదిగా పరిగణించబడుతోంది.

సందేశం టైమ్స్ : పెళ్ళైన మూడు నెలలకే నవవధువు ఆత్మహత్య చేసుకున్న విషాద ఘటన హైదరాబాద్ కూకట్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మూసాపేటలో చోటుచేసుకుంది. చందన జ్యోతి, యశ్వంత్కు మూడు నెలల క్రితమే వివాహం జరిగింది. అయితే పెళ్లైనప్పటి నుంచి భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో తీవ్ర మనస్తాపానికి గురైన చందన జ్యోతి ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.



## ఓటు వేసేందుకు స్వగ్రామానికి వెళ్తూ ఘోర రోడ్డు ప్రమాదం – ఇద్దరు యువకులు మృతి

ఫైల్ ఫోటో






బుర్ర కళ్యాణ్ (27), నవీన్ (27

సందేశం టైమ్స్ : హైదరాబాద్ లో నివసిస్తున్న రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు స్వగ్రామానికి బయలుదేరిన ఇద్దరు యువకులు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఘటన శనివారం చోటుచేసుకుంది. హన్మకొండ జిల్లా ఐనవోలు మండలం నందనం గ్రామానికి చెందిన బుర్ర కళ్యాణ్ (27), నవీన్ (27) అనే స్నేహితులు బైక్‌పై హైదరాబాద్ నుంచి గ్రామానికి బయలుదేరారు.ఈ క్రమంలో స్టేషన్ ఘనపూర్ సమీపంలోని రాఘవపూర్ వద్ద జాతీయ రహదారిపై గుర్తు తెలియని వాహనం వారి బైక్‌ను ఢీకొట్టింది. ప్రమాదం తీవ్రంగా ఉండటంతో ఇద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతుల కుటుంబాలకు సమాచారం అందించారు. ఈ ఘటనతో నందనం గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి.

## ప్రేమ ముసుగులో డిజిటల్ మోసాలు – యువతను వలలో పడేస్తున్న సైబర్ గ్యాంగ్‌లు






సందేశం టైమ్స్ | జాతీయ కథనం: ప్రేమ, అనురాగాన్ని ఆయుధాలుగా మార్చుకుని సోషల్ మీడియా, డేటింగ్ యాప్‌లు, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్ వేదికలుగా యువతను వలలో పడేస్తున్న సైబర్ మోసాలు దేశవ్యాప్తంగా ఆందోళన కలిగిస్తున్నాయి; అందమైన ప్రొఫైల్‌లు, నకిలీ పేర్లు, విదేశీ ఉద్యోగాల కథలతో పరిచయం పెంచి, ప్రేమ మాటలతో నమ్మకం సంపాదించిన తర్వాత డబ్బు దోపిడీ, నగ్న వీడియోల రికార్డింగ్, బ్లాక్‌మెయిలింగ్ వరకు నేరాలు విస్తరిస్తున్నాయి. హైదరాబాద్, వరంగల్ వంటి నగరాల్లో ప్రేమ పేరుతో లక్షల రూపాయలు కొల్లగొట్టిన ఘటనలు వెలుగులోకి వచ్చాయి. సోషల్ మీడియా వినియోగం పెరగడం, ఒంటరితనం, త్వరగా నమ్మేయడం, సిగ్గు–భయాలతో ఫిర్యాదు చేయకపోవడం ఈ మోసాలకు కారణాలుగా పోలీసులు చెబుతున్నారు. ఆన్‌లైన్ పరిచయాలను వెంటనే నమ్మకూడదని, వ్యక్తిగత ఫోటోలు–వీడియోలు, బ్యాంక్ వివరాలు పంచుకోకూడదని, అనుమానం వస్తే వెంటనే సైబర్ క్రైమ్ పోలీసులను లేదా 1930 హెల్ప్‌లైన్‌ను సంప్రదించాలని హెచ్చరిస్తున్నారు.

## కోల్‌కతాలో ఉద్రిక్తత.. మెస్సి ఈవెంట్ ఆర్గనైజర్ అరెస్టు



మెస్సీ మ్యాచ్‌లో గ్రౌండ్‌లో ప్రేక్షకుల నుండి వాటర్ బాటిళ్ల తో బలాలు సంచలనం: గందరగోళం చెలరేత్తింది!

**మెస్సీ ఫుట్బాల్ మ్యాచ్‌లో 10 నిమిషాలపాటు మాత్రమే ఉన్డటం: ప్రేక్షకులలో గందరగోళం!**

సందేశం టైమ్స్ : అర్జెంటీనా ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సి కోల్‌కతా టూర్ సందర్భంగా ఉద్రిక్తతలు తలెత్తిన నేపథ్యంలో.. ఆ ఈవెంట్ ఆర్గనైజర్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ‘గోట్ టూర్ ఆఫ్ ఇండియా’లో భాగంగా మెస్సి భారత్‌లో పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా సాల్ట్‌లేక్ స్టేడియంలో నుంచి మెస్సి తొందరగా వెళ్లిపోవడంపై అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ బాటిళ్లు, కుర్చీలు విసిరేశారు.


NTM NEWS NTM963NEWS

## విలేకరులు కావలెను

జిల్లాల, నియోజకవర్గాల మరియు మండలాల వారిగా విలేకరులు కావలెను

జర్నలిజం పై ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి



శెట్టి వెంకటేష్ గౌడ్ CEO

9052045435

ప్రింట్ పేపర్

అమృత వెంకటే మీడియా పబ్లికేషన్ ప్రైవేట్ లిమిటెడ్





జాతీయ తెలుగు దినపత్రిక RNI - TGTEL/25/A0348

సందేశం టైమ్స్

నిజం దాగదు - వార్త ఆగదు

Scanned with OKEN Scanner

## కర్ల రాజేష్ మృతి కేసులో పోలీసులపై మర్డర్, ఎస్సీ–ఎస్టీ కేసులు నమోదు చేయాలి: జాతీయ ఎస్సీ కమిషన్‌ను కోరిన మందకృష్ణ మాదిగ



సూర్యాపేట | కోదాడ

సందేశం టైమ్స్, జాతీయ తెలుగు దినపత్రిక: కోదాడ పట్టణానికి చెందిన దళిత యువకుడు కర్ల రాజేష్ పోలీసుల అక్రమ కస్టడీ, చిత్రహింసలు మరియు చట్టవిరుద్ధమైన వైద్యం కారణంగా అన్యాయంగా మృతి చెందిన ఘటనలో బాధ్యులైన పోలీసులపై మర్డర్‌తో పాటు ఎస్సీ–ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేసి వెంటనే విధుల నుంచి సస్పెండ్ చేయాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. గోదావరిఖని ఎన్టీపీసీ జ్యోతి భవన్‌లో జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రాంచందర్‌ను మృతుడు రాజేష్ తల్లి లలితమ్మతో కలిసి కలిసిన ఆయన వినతిపత్రం సమర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ నవంబర్ 4 నుంచి 10 వరకు ఎలాంటి ఫిర్యాదు లేకుండానే రాజేష్‌ను పోలీసు కస్టడీలో ఉంచి తీవ్రంగా చిత్రహింసలు పెట్టారని, ఎఫ్ఐఆర్‌లో చూపిన వివరాలు పూర్తిగా అబద్ధమని, ఈ ఘటనకు చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డి, కోదాడ రూరల్ సీఐ ప్రతాప్ లింగం తదితరులు బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. బాధిత కుటుంబం మూడుసార్లు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినప్పటికీ కేసు నమోదు చేయకపోవడం దళితుల పట్ల జరుగుతున్న వివక్షకు నిదర్శనమని విమర్శించారు. రాజేష్ మృతిపై సిట్ ఏర్పాటు చేయాలని, నిపుణులైన ఫోరెన్సిక్ వైద్యులతో రీ పోస్టుమార్టం నిర్వహించాలని, సంబంధిత పోలీస్ స్టేషన్లు మరియు పెట్రోల్ బంక్ సీసీటీవీ ఫుటేజ్‌లు, కాల్ డేటా బయట పెట్టాలని, జాతీయ ఎస్సీ కమిషన్ స్వయంగా కోదాడకు వచ్చి బాధిత కుటుంబాన్ని పరామర్శించాలని కోరారు.




## మెస్సీతో మ్యాచ్ జీవితకాల జ్ఞాపకం: సీఎం రేవంత్‌రెడ్డి

సందేశం టైమ్స్, జాతీయ తెలుగు దినపత్రిక: ఉప్పల్ స్టేడియంలో అర్జెంటీనా ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీతో జరిగిన ఫ్రెండ్లీ మ్యాచ్ తెలంగాణకు, హైదరాబాద్ నగరానికి జీవితకాల జ్ఞాపకంగా నిలిచిందని ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు ట్విట్టర్ వేదికగా స్పందించిన సీఎం, తమ ఆహ్వానాన్ని మన్నించి హైదరాబాద్‌కు వచ్చి ముఖ్యంగా యువతను ఉత్సాహపరిచిన జి.ఓ.ఏ.టి లియోనెల్ మెస్సీ, ఫుట్‌బాల్ దిగ్గజాలు లూయిస్ సువారెజ్, రోడ్రిగో డి పాల్‌లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ మ్యాచ్‌ను జీవితాంతం గుర్తుండిపోయేలా చేసినందుకు తమ నాయకుడు రాహుల్ గాంధీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తెలంగాణ అంటే క్రీడలు, శ్రేష్ఠత, ఆతిథ్యం అని ప్రపంచానికి చాటి చెప్పగలిగామని పేర్కొన్న సీఎం, నగరం అంతటా విధుల్లో పాల్గొన్న అన్ని శాఖల అధికారులు, భద్రతా సిబ్బంది, నిర్వాహకులు, సిబ్బందిని అభినందించారు. మరోవైపు సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీలో పర్యటిస్తూ, ఓటు చోరీకి వ్యతిరేకంగా ఇవాళ జరిగే మహార్యాలీ కార్యక్రమంలో పాల్గొననున్నట్లు తెలిపారు.



## రష్యా-ఉక్రెయిన్ పోరు ముదిరితే మూడో ప్రపంచ యుద్ధమే: ట్రంప్

సందేశం టైమ్స్ : రష్యా-ఉక్రెయిన్ పోరు ముదిరితే మూడో ప్రపంచ యుద్ధంగా మారే అవకాశం ఉందని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆందోళన వ్యక్తం చేశారు. గత నెల రోజుల్లో యుద్ధంలో సుమారు 25 వేల మంది మృతి చెందారని.. ఇందులో ఎక్కువ మంది సైనికులేనని తెలిపారు. దీన్ని తాము అడ్డుకోవాలనుకుంటున్నట్లు తెలిపారు. ఇందుకు తీవ్రంగా కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఉద్రిక్తతలు ఇలాగే కొనసాగితే ప్రమాదమని.. మూడో ప్రపంచ యుద్ధానికి దారి తీస్తాయని ట్రంప్ హెచ్చరించారు.

## శాంతియుత కౌంటింగ్‌కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు – జిల్లా కలెక్టర్ ఆదేశాలు

### పటిష్ట బందోబస్తు మధ్య ఓట్ల లెక్కింపు – కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్






● సందేశం టైమ్స్, సూర్యాపేట, డిసెంబర్ 14: ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎలాంటి ఆవాంచనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు మధ్య కౌంటింగ్‌కు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. అనంతగిరి మండలం బొజ్జగూడెం తండా, లక్కవరం ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించిన కౌంటింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. మధ్యాహ్నం 1 గంటలలోపు పోలింగ్ కేంద్ర ఆవరణలో ఉన్న ప్రతి ఓటరికి టోకెన్లు జారీ చేసి ఓటు వేసే అవకాశం కల్పించాలని, మధ్యాహ్నం 2 గంటలకు కౌంటింగ్ ప్రారంభించాలని, కౌంటింగ్‌కు ఇబ్బంది లేకుండా రెండు టేబుళ్లు ఏర్పాటు చేయాలని, కౌంటింగ్ ప్రక్రియను వీడియోగ్రఫీ చేయాలని, కేంద్రంలోకి సెల్‌ఫోన్లు అనుమతించరాదని సూచించారు. బొజ్జగూడెం తండా గ్రామపంచాయతీలోని 8 వార్డుల్లో మొత్తం 1215 ఓట్లు ఉండగా మధ్యాహ్నం 12:30 గంటల వరకు 91 శాతం పోలింగ్ పూర్తైందని, లక్కవరం గ్రామపంచాయతీలోని 8 వార్డుల్లో 972 ఓట్లు ఉండగా మధ్యాహ్నం 12:40 గంటల వరకు 92 శాతం పోలింగ్ నమోదైందని ఆర్‌ఓలు నరసింహారెడ్డి, తేజోరామ్‌లు కలెక్టర్‌కు



## ఓటు చోరీపై ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి: మంత్రి పొన్నం ప్రభాకర్

సందేశం టైమ్స్ హైదరాబాద్: ఓటు చోరీ అంశంపై ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, ఓటు హక్కు ద్వారానే ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. ప్రజల ఓటు హక్కును దెబ్బతీసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ, వాటిని తిప్పికొట్టేందుకు ప్రతి ఒక్కరూ చైతన్యంగా ఉండాలన్నారు.బీజేపీకి ఎన్నికల సంఘం అనుబంధ సంస్థలా మారిపోయిందని పొన్నం ప్రభాకర్ తీవ్ర విమర్శలు చేశారు. స్వతంత్రంగా, నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన ఈసీ ప్రభుత్వ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఇది ప్రజాస్వామ్యానికి ప్రమాదకర సంకేతమని హెచ్చరించారు.ఈ నేపథ్యంలో ఓటు చోరీపై రాహుల్ గాంధీ చేపడుతున్న పోరాటానికి ప్రజలంతా మద్దతుగా నిలవాలని మంత్రి పిలుపునిచ్చారు. ప్రజలంతా కలిసివచ్చినప్పుడే ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయగలమని అన్నారు.ప్రజల హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని, ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత కోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

Scanned with OKEN Scanner




## తెలంగాణలో రికార్డ్ బ్రేకింగ్ ఓటింగ్ నమోదు

సందేశం టైమ్స్: యాదాద్రి జిల్లా వలిగొండ మండలం జంగారెడ్డి గూడెంలో ఓటర్లలో చైతన్యం గ్రామంలో 98% పోలింగ్ నమోదు.. రాష్ట్రంలోనే అత్యధిక శాతం పోలింగ్ నమోదు చేసి రికార్డు



సందేశం టైమ్స్: ఉప్పల్ స్టేడియంలో మెస్సీ చేతుల మీదుగా ట్రోఫీ అందుకున్న అనుముల కొండల్ రెడ్డి కొడుకు నయన్ రెడ్డి మెస్సీతో ఫుట్ బాల్ ఆడిన రేవంత్ రెడ్డి మనవడు
మెస్సీ ఈవెంట్‌లో అనుముల వారి కుటుంబ సభ్యుల కోలాహలం



## ఖమ్మం జిల్లాలో సర్పంచ్ అభ్యర్థి మృతి

సందేశం టైమ్స్ ఖమ్మం జిల్లా: డిసెంబర్14 ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం అనాసాగర్ లో సర్పంచ్ అభ్యర్థి దామల నాగరాజు, ఆదివారం తెల్లవారుజామున మృతి చెందాడు. స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన నాగరాజు ఎన్నికల ప్రచారంలో భాగంగా తీవ్ర ఒత్తిడితో అస్వస్థతకు గురయ్యాడు, దీంతో ఆయన కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించగా...ఆస్పత్రిలో చికిత్స పొందుతూ.. ఈరోజు తెల్లవారుజామున మృతి చెందాడు..ఓ వైపు పోలింగ్ జరుగుతుండగా, సర్పంచ్ అభ్యర్థి మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయాలు అలుముకున్నాయి.




## ఉప్పల్‌లో మెస్సీ-రేవంత్ రెడ్డి ఫ్రెండ్లీ మ్యాచ్‌కు క్రీడాభిమానుల వెల్లువ

సందేశం టైమ్స్ : హైదరాబాద్ ఉప్పల్ స్టేడియం వేదికగా శనివారం ప్రపంచ ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ గారు, గౌరవ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గారుల మధ్య జరిగిన ఫ్రెండ్లీ ఫుట్‌బాల్ మ్యాచ్‌ను కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గారు, టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ మంత్రులతో పాటు వేలాది క్రీడాభిమానులు తిలకించారు. రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారు కూడా ఈ మ్యాచ్‌కు హాజరయ్యారు. మొదట సింగరేణి టీమ్ RR తరఫున సీఎం రేవంత్ రెడ్డి గారు, అపర్ణ టీమ్ తరఫున మెస్సీ ద్వారా గోల్ కొట్టి సీఎం రేవంత్ రెడ్డి గారు స్టేడియంలో ఉత్సాహాన్ని నింపారు. అనంతరం గెలుపొందిన సింగరేణి RR జట్టుకు మెస్సీ గారు విన్నర్ ట్రోఫీని, అపర్ణ టీమ్‌కు ముఖ్యమంత్రి రన్నరప్ ట్రోఫీని అందజేశారు. ఈ సందర్భంగా మెస్సీ, రేవంత్ రెడ్డి గారు కలిసి స్టేడియం చుట్టూ తిరుగుతూ

Scanned with OKEN Scanner



కొమురవెల్లి మల్లన్నకు పట్టువస్త్రాలు సమర్పిస్తున్న మంత్రి కొండా సురేఖ.



కాకినాడ జిల్లా ఎస్పీ బిందుమాధవ్

## జగ్గంపేట సర్కిల్‌లో మెరుపు దాడులు: 74 మంది జూదరుల అరెస్ట్, రూ.1.39 లక్షల నగదు స్వాధీనం

సందేశం టైమ్స్: కాకినాడ జిల్లా ఎస్పీ బిందుమాధవ్ ఆదేశాల మేరకు జగ్గంపేట సర్కిల్ పరిధిలోని కిర్లంపూడి, గండేపల్లి, జగ్గంపేట మండలాల్లో శనివారం పోలీసులు మెరుపు దాడులు నిర్వహించారు.ఈ దాడుల్లో అక్రమంగా జూదం ఆడుతున్న 74 మందిని పోలీసులు పట్టుకున్నారు. వారి వద్ద నుంచి మొత్తం రూ.1,39,840 నగదును స్వాధీనం చేసుకున్నట్లు సీఐ వై.ఆర్.కె. శ్రీనివాస్ తెలిపారు.అరెస్టు అయిన నిందితులను కోర్టులో హాజరుపరచగా, కోర్టు ఒక్కొక్కరికి రూ.300 చొప్పున జరిమానా విధించినట్లు పోలీసులు వెల్లడించారు. అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు.

## భద్రాద్రి చంద్రుగొండ పోలింగ్ కేంద్రంలో వివాదం

సందేశం టైమ్స్ : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ పోలింగ్ కేంద్రం వద్ద ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. పోలింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన డిస్ప్లేలో అభ్యర్థుల ఎన్నికల గుర్తులు తారుమారుగా చూపించారన్న ఆరోపణలతో బీఆర్ఎస్ అభ్యర్థి భద్రు ఆందోళనకు దిగారు.ఈ పొరపాటు వల్ల ఓటర్లలో గందరగోళం ఏర్పడే ప్రమాదం ఉందని ఆయన ఆరోపించారు. ఎన్నికల ప్రక్రియ నిష్పక్షపాతంగా సాగలేదని పేర్కొంటూ, సంబంధిత పోలింగ్ కేంద్రంలో రీపోలింగ్ నిర్వహించాలని డిమాండ్ చేశారు.సమాచారం అందుకున్న ఎన్నికల అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షిస్తున్నారు. డిస్ప్లేలో జరిగిన లోపంపై విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. పరిస్థితి అదుపులో ఉందని, శాంతిభద్రతలు కాపాడేందుకు అదనపు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.




సందేశం టైమ్స్ (Sandesham Times) TG TEL/25/A0348,Title: Sandesham Times, Editor Kase Amrutha,Address: 3-82, Ananthagiri, Singavaram, Suryapet, Telangana – 508 206.Email:sandeshamtimes@gmail.com | Website: https://sandeshamtimes.com. Publisher & Printer: Amrutha Venkat Media Publication Private Limited,3-82, Singaram, Ananthagiri Mandal, Suryapet District, Telangana – 508206 Phone: 9052045435.Printed at: Sunday Printing Press,3-4297, Saraswathi Complex, SVN Colony, Guntur, Andhra Pradesh – 522 006

Scanned with OKEN Scanner